వికీపీడియా
స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వము

పొట్లపహాడ్

పొట్లపహాడ్, తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, పెన్‌పహాడ్ మండలంలోని గ్రామం.[1] ఇది మండల కేంద్రమైన పెన్పహాడ్ నుండి 6 కి. మీ. దూరం లోను, సమీప పట్టణమైన సూర్యాపేట నుండి 21 కి. మీ. దూరంలోనూ ఉంది. సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కి.మీ. దూరంలో మండల కేంద్రానికి 4 కి.మీ. దూరంలో ఉంది.

పొట్లపహాడ్

— రెవిన్యూ గ్రామం —

తెలంగాణ పటంలో గ్రామ స్థానం

అక్షాంశరేఖాంశాలు:

రాష్ట్రం	తెలంగాణ
జిల్లా	సూర్యాపేట
మండలం	పెన్‌పహాడ్
ప్రభుత్వం	
- సర్పంచి	
జనాభా (2011)	
- మొత్తం	1,812
- పురుషుల సంఖ్య	900
- స్త్రీల సంఖ్య	912
- గృహాల సంఖ్య	498
పిన్ కోడ్	508213
ఎస్.టి.డి కోడ్	

పరిసర గ్రామాలు

మాచారం, పెన్ పహాడ్, దోసపహాడ్, లింగాల గ్రామాలు సమీప గ్రామాలుగా ఉన్నాయి. సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ, నల్లగొండ పట్టణాలకు సమీపంలో వుంది. ఈ గ్రామం సూర్యాపేట శాసనసభ నియోజకవర్గం, నల్లగొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో ఉంది. .

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో

2016 అక్టోబరు 11న చేసిన తెలంగాణ జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ గ్రామం పాత నల్గొండ జిల్లాలోని ఇదే మండలంలో ఉండేది.[2]

గ్రామ జనాభా

2011 భారత జనగణన గణాంకాల ప్రకారం ఈ గ్రామం 498 ఇళ్లతో, 1812 జనాభాతో 955 హెక్టార్లలో విస్తరించి ఉంది. గ్రామంలో మగవారి సంఖ్య 900, ఆడవారి సంఖ్య 912. షెడ్యూల్డ్ కులాల సంఖ్య 494 కాగా షెడ్యూల్డ్ తెగల సంఖ్య 0. గ్రామం యొక్క జనగణన లొకేషన్ కోడ్ 577033[3].పిన్ కోడ్: 508213.

విద్యా సౌకర్యాలు

గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఒకటి, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఒకటి ఉంది.బాలబడి, మాధ్యమిక పాఠశాలలు అనంతారంలో ఉన్నాయి.సమీప జూనియర్ కళాశాల పెన్పహాడ్లోను, ప్రభుత్వ ఆర్ట్స్ / సైన్స్ డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు సూర్యాపేటలోనూ ఉన్నాయి. సమీప వైద్య కళాశాల నార్కట్ పల్లిలోను, మేనేజిమెంటు కళాశాల, పాలీటెక్నిక్‌లు సూర్యాపేటలోనూ ఉన్నాయి. సమీప వృత్తి విద్యా శిక్షణ పాఠశాల, అనియత విద్యా కేంద్రం సూర్యాపేటలోను, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల నల్గొండ లోనూ ఉన్నాయి.

వైద్య సౌకర్యం

ప్రభుత్వ వైద్య సౌకర్యం

సమీప ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం గ్రామం నుండి 5 కి.మీ. లోపు దూరంలో ఉంది. పశు వైద్యశాల గ్రామం నుండి 5 కి.మీ. లోపు దూరంలో ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామం నుండి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉంది. సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు సంరక్షణ కేంద్రం, టి. బి వైద్యశాల గ్రామం నుండి 10 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్నాయి. అలోపతి ఆసుపత్రి, ప్రత్యామ్నాయ ఔషధ ఆసుపత్రి, డిస్పెన్సరీ, సంచార వైద్య శాల, కుటుంబ సంక్షేమ కేంద్రం గ్రామం నుండి 10 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్నాయి.

ప్రైవేటు వైద్య సౌకర్యం

గ్రామంలో2 ప్రైవేటు వైద్య సౌకర్యాలున్నాయి. డిగ్రీ లేని డాక్టర్లు ఇద్దరు ఉన్నారు.

తాగు నీరు

గ్రామంలో కుళాయిల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా జరుగుతోంది. గ్రామంలో ఏడాది పొడుగునా చేతిపంపుల ద్వారా నీరు అందుతుంది. బోరుబావుల ద్వారా కూడా ఏడాది పొడుగునా నీరు అందుతుంది. కాలువ/వాగు/నది ద్వారా, చెరువు ద్వారా కూడా గ్రామానికి తాగునీరు లభిస్తుంది.

పారిశుధ్యం

మురుగునీరు బహిరంగ కాలువల ద్వారా ప్రవహిస్తుంది. మురుగునీరు బహిరంగంగా, కచ్చా కాలువల ద్వారా కూడా ప్రవహిస్తుంది. మురుగునీటిని శుద్ధి ప్లాంట్‌లోకి పంపిస్తున్నారు. గ్రామంలో సంపూర్ణ పారిశుధ్య పథకం అమలవుతోంది. సామాజిక మరుగుదొడ్డి సౌకర్యం లేదు. ఇంటింటికీ తిరిగి వ్యర్థాలను సేకరించే వ్యవస్థ లేదు. సామాజిక బయోగ్యాస్ ఉత్పాదక వ్యవస్థ లేదు. చెత్తను వీధుల పక్కనే పారబోస్తారు.

సమాచార, రవాణా సౌకర్యాలు

సబ్ పోస్టాఫీసు సౌకర్యం గ్రామానికి 5 కి.మీ. లోపు దూరంలో ఉంది. పోస్టాఫీసు సౌకర్యం గ్రామానికి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉంది. పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ ఆఫీసు గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉంది. లాండ్ లైన్ టెలిఫోన్, పబ్లిక్ ఫోన్ ఆఫీసు, మొబైల్ ఫోన్ మొదలైన సౌకర్యాలు ఉన్నాయి. ఇంటర్నెట్ కెఫె / సామాన్య సేవా కేంద్రం, ప్రైవేటు కొరియర్ గ్రామానికి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉన్నాయి.

గ్రామానికి సమీప ప్రాంతాల నుండి ప్రభుత్వ రవాణా సంస్థ బస్సులు తిరుగుతున్నాయి. సమీప గ్రామాల నుండి ఆటో సౌకర్యం కూడా ఉంది. వ్యవసాయం కొరకు వాడేందుకు గ్రామంలో ట్రాక్టర్లున్నాయి. ప్రైవేటు బస్సు సౌకర్యం గ్రామానికి 5 కి.మీ. లోపు దూరంలో ఉంది. రైల్వే స్టేషన్ గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉంది.

ప్రధాన జిల్లా రహదారి, జిల్లా రహదారి గ్రామం గుండా పోతున్నాయి. జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. గ్రామంలో తారు రోడ్లు, కంకర రోడ్లు ఉన్నాయి.

మార్కెటింగు, బ్యాంకింగు

గ్రామంలో స్వయం సహాయక బృందం, పౌర సరఫరాల కేంద్రం ఉన్నాయి. సహకార బ్యాంకు, వ్యవసాయ పరపతి సంఘం గ్రామం నుండి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉన్నాయి. వారం వారం సంత గ్రామం నుండి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉంది. ఏటీఎమ్, వాణిజ్య బ్యాంకు గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. రోజువారీ మార్కెట్, వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీ గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి.

ఆరోగ్యం, పోషణ, వినోద సౌకర్యాలు

గ్రామంలో సమీకృత బాలల అభివృద్ధి పథకం, అంగన్ వాడీ కేంద్రం, ఇతర పోషకాహార కేంద్రాలు, ఆశా కార్యకర్త ఉన్నాయి. గ్రామంలో వార్తాపత్రిక పంపిణీ జరుగుతుంది. శాసనసభ పోలింగ్ కేంద్రం, జనన మరణాల నమోదు కార్యాలయం ఉన్నాయి. ఆటల మైదానం గ్రామం నుండి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉంది. పబ్లిక్ రీడింగ్ రూం గ్రామం నుండి 5 నుండి 10 కి.మీ. దూరంలో ఉంది. సినిమా హాలు, గ్రంథాలయం గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి.

విద్యుత్తు

గ్రామంలో గృహావసరాల నిమిత్తం విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. రోజుకు 7 గంటల పాటు వ్యవసాయానికి, 7 గంటల పాటు వాణిజ్య అవసరాల కోసం కూడా విద్యుత్ సరఫరా చేస్తున్నారు.

భూమి వినియోగం

పొట్లపహాడ్లో భూ వినియోగం కింది విధంగా ఉంది:

- వ్యవసాయేతర వినియోగంలో ఉన్న భూమి: 84 హెక్టార్లు
- వ్యవసాయం సాగని, బంజరు భూమి: 271 హెక్టార్లు
- శాశ్వత పచ్చిక ప్రాంతాలు, ఇతర మేత భూమి: 57 హెక్టార్లు
- తోటలు మొదలైనవి సాగవుతున్న భూమి: 200 హెక్టార్లు
- సాగులో లేని భూముల్లో బీడు భూములు కానివి: 15 హెక్టార్లు
- బంజరు భూమి: 99 హెక్టార్లు
- నికరంగా విత్తిన భూమి: 225 హెక్టార్లు
- నీటి సౌకర్యం లేని భూమి: 31 హెక్టార్లు
- వివిధ వనరుల నుండి సాగునీరు లభిస్తున్న భూమి: 310 హెక్టార్లు

నీటిపారుదల సౌకర్యాలు

పొట్లపహాడ్లో వ్యవసాయానికి నీటి సరఫరా కింది వనరుల ద్వారా జరుగుతోంది.

- కాలువలు: 310 హెక్టార్లు

ఉత్పత్తి

పొట్లపహాడ్లో ఈ కింది వస్తువులు ఉత్పత్తి అవుతున్నాయి.

ప్రధాన పంటలు

వరి

పొట్లపహాడ్ గ్రామ చరిత్ర



Mana potlapahad

కలిమి బలిమిల గ్రామ తొలి పొద్దు కోసం బలి ముద్ద కొరకై పోరాటములు సల్పి. ఆత్మబలిదానముల హారతిపట్టిన పోరాటయోధుల వీరగడ్డ. తెలంగాణా సాయుధ పోరాట వీరయోధులగన్న విప్లవోద్యమాల పోరుగడ్డ. పోరాట పటిమకు స్ఫూర్తిగడ్డ. పోరువిద్యలందు పోటీలుపడు పోరాటాల పల్లె పొట్లపహాడ్!

చారిత్రక నేపథ్యం

కాకతీయులకు సామంతులుగా రేచర్ల వంశ రెడ్డి రాజులు పిల్లలమర్రి, ఉండ్రుగొండ ఉర్లుగొండ కూడలి దోసపాడు నాగులపాడు లాంటి పలు ప్రాంతాలను పరిపాలించారు. వీరి కాలంలో చాలా ప్రాంతాల్లో ఎన్నో గొప్ప దేవాలయాలను నిర్మించారు. అందులో భాగంగా నాగులపాడులో నిర్మితమైన దేవాలయాలు అద్భుతమైన శిల్పకళా సంపదతో అపురూపమైన శిల్పకళాశోభితమై అలరారుచున్నవి. సా.శ.1280లో కామేశ్వర దేవాలయ ప్రతిష్టాపన సందర్భంగా ఐతాంభిక పుత్రుడైన రేచర్ల కామిరెడ్డి వేయించిన శాసనం, ఇంకా కామిరెడ్డి కామసాని దంపతుల కుమారులైన గంకిరెడ్డి, మల్లారెడ్డిలు వేయించిన శాసనాలను బట్టి రేచర్ల వంశీ రెడ్డి రాజులు సాంస్కృతిక కళాసేవాభిలాశులుగా, కళాపోషకులుగా ప్రసిద్ది చెందారు. అట్టి అపూర్వమైన దేవాలయాలకు నెలవైన నాగులపాడులో అంతర్భాగంగా అవిభాజ్యంగా ఈ పొట్లపహాడ్ గ్రామం ఉన్నట్లు తెలుస్తోంది. కాలక్రమేణా తర్వాత ఒక ప్రత్యేక గ్రామంగా పరిణామం చెందిఉండవచ్చు. చారిత్రాత్మకమైన దేవాలయాలు శాసనాల ద్వారా ఈ ప్రాంతం చరిత్ర ప్రాధాన్యత సంతరించుకున్నట్లుగా తెలుస్తుంది. (ప్రముఖ చరిత్ర పరిశోధకులు డా: భిన్నూరి నరసింహాశాస్త్రి (బి.యన్. శాస్త్రి) నల్లగొండ మండల సర్వస్వం గ్రంథాన్ని అనుసరించి సేకరించిన సమాచారం.)

జనశృతిలో గల కథనాలు

చారిత్రక అంశాలను ప్రామాణికతను పక్కన పెడితే ఈ గ్రామం గురించి తరతరాలుగా మౌఖికంగా వినవస్తున్న, ప్రచారంలో ఉన్నకథనాలను బట్టి గ్రామం ఏర్పడిందని పూర్వీకుల నమ్మకం విశ్వాసం. పొట్లపాడ్ పొలి పొడిచినా పోదు జనశృతిలో గల ఒక కథనాన్ని అనుసరించి పూర్వం పొట్లపహాడ్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తమ గ్రామం సుభిక్షంగా ఉండాలని సంకల్పించి పొరుగు గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పండుగలో భాగంగా సకల శుభాలనిస్తుందని నమ్మికగల బలిముద్దను చేజిక్కించుకొని పొట్లపహాడ్కు పరుగెత్తగా, వారిని నాగులపాడు వారు ఆయుధాలతో వెంబడించారు. ఆ క్రమంలో చేతిలో బలిముద్దగల యువకుడు దానిని మిత్రుడికిచ్చి ఈ ముద్దను ఎలాగైనా మనగ్రామంలో పొలి చల్లమని ఆదేశించాడు. వెంటబడి వస్తున్న వాళ్ళను అడ్డగించి వీరోచితంగా వారితో పోరాడి కత్తులకు

బలయ్యాడు. (అతనిప్రాణత్యాగానికి ప్రతీకగా నిర్మితమైనదే వీరన్న దేవుడి గుడి) మిత్రుడి మాట ప్రకారం బలిముద్దను గ్రామంలో పొలిచల్లిన పిదప ఆ యువకుల్ని కూడా తమ కత్తులతో పొడిచారు. తీవ్రంగా గాయపడిన ఆ యువకుడు ప్రాణాలొదులుతూ "ఒరేయ్ పొట్లపాడ్ పొలి పొడిచినా పోదు. నాగులపాడు పంట ఒక్క రోజు వంట" అని అన్నాడు. కొంతదూరం వెళ్ళాక మరో యువకుడిని కూడా పొడిచి చంపారని అప్పటినుండి ఇది ప్రజల్లో నానుడిగా మారి ప్రస్తుతం వీరన్న గడ్డగా ప్రసిద్ధి చెందినది. నాగినేనిపల్లి పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మండల స్వామి పి.హెచ్.డి. పరిశోధనాగ్రంథం 'నల్లగొండ జిల్లా గ్రామ నామాల 'చరిత్ర' ఆధారంగా పూర్వం ఈ గ్రామస్తులు యుద్ధవిద్యల్లోను, ఎడ్లు, గుర్రాలు, గొర్రెపొట్టేళ్ళ పందెంలలో ఇతర గ్రామాల వారితో పోటీ పడటం మొదలైన బావులు ఊరిలో రకరకాల పంటలకు నీటినందిస్తూ ఇప్పటికీ సజీవ సాక్ష్యాలుగా మిగిలాయి. అంతేగాక ఇవి ఈతకొలనులుగా, గాలాలతో చేపలు పట్టేవారికి ఇవి మత్స్య నిలయాలుగా ఇప్పటికీ నిలిచి ఉన్నాయి. ఊరికి తూర్పునగల మరొక బావి సారబావి. ఈ బావిలో విషాన్నైనా అమృతంగా స్వీకరించే దైవత్వం, అందరి మైలలను కడిగేస్తూ కులమత బేధాల కళంకం అంటని, మోక్షప్రదాయని పవిత్ర గంగా స్వరూపిణి ఇది.

గ్రామ ప్రముఖులు



డాక్టర్ యడవల్లి లక్ష్మీనర్సింహా రెడ్డి

పొట్లపహాడ్ లో జన్మించిన **డాక్టర్ యడవల్లి లక్ష్మీనర్సింహా రెడ్డి**'*(1925 to 1986)'* నిజాంకాలంలో ఆయుర్వేద విద్య (Ayurvedic Visharad) నభ్యసించి మన రాష్ట్రమే కాకుండా బీదర్ మొ|| జిల్లాలలో **Govt. Ayurvedic Vaid** గా సేవలందించి ప్రజల మన్ననలను మరియు ప్రజాపతినిధుల మన్ననలను పొందినారు. భారత స్వాతంత్ర్య సమరయోధులు, **In the struggle liberation of Independence, Imprisonment was from 1947-48 & was kept in the Jail at Aurangabad for 11 months 20 days, suffered in jail by the Nizam Govt.** జైలు జీవితం గడిపినారు. Political Sufferer పెన్షన్ కూడా పొందేవారు. 1954 to 1961 వరకు వైద్య వృత్తిలో సేవలందించినారు, అనారోగ్య సమస్యలతో retirement తీసుకున్నారు.

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం చేసిన యోధులెందరో ఈ గ్రామంలో ఉన్నారు. అదేవిధంగా సుధీర్ఘ కాలం గ్రామ సర్పంచులుగా పనిచేసిన నారాయణ జానకిరామ్ రెడ్డి, రామినేని సోమయ్యలు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో అక్షరాభ్యాసాల శ్రీకారాలు చుట్టిన చల్లని పుల్లయ్య సారులాంటి ఉపాధ్యాయులెందరో...ఎందరో నిరక్షరాస్యులైన పాలెగాండ్లను అక్షరాస్యులుగా మలిచిన వురిమళ్ల వెంకట బ్రహ్మం, శ్లాఘనీయులు

- **డాక్టర్ యడవల్లి లక్ష్మీనర్సింహా రెడ్డి** [1] (https://archive.org/details/lnreddy-1/LNREDDY2.jpg)

భౌగోళిక స్వరూపం

సహజసిద్ధమైన ప్రకృతి ఒడిలో సస్యశ్యామల సకల సౌభాగ్యాలతో సుభిక్షంగా వర్ధిల్లుతుందీ గ్రామం. సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం తెలంగాణా రాజధాని హైదరాబాద్కు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. గ్రామానికి తూర్పున ఆంజనేయ స్వామి దేవాలయం, పశ్చిమాన వీరన్నగడ్డ, లాల్ బహదూర్ కాలువ, పెద్ద చెరువు, ఉత్తరాన అనంతారం, దక్షిణాన అన్నారం గ్రామం హద్దులుగా గలవు. ఊరి మధ్యలో వీర్ల కొట్టం, దర్గా, మసీదు, ఊరి ప్రారంభంలో చర్చిలతో సర్వమత సంగమ స్థలిగా నిలిచింది. గ్రామంలో గల చిన్న చెరువు, ఊరగుంట, యరడ్లబావి, బుడ్డబావి, స్తంభాలబావి, నిమ్మచెట్లబావి, రావిచెట్లబావి, పెద్దం బావి, రామయ్యబావి, సారబావి తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో ఈ గ్రామం నుండి చల్లా అప్పారెడ్డి, బెక్కం బిక్షమయ్య, గుత్తికొండ నర్సిరెడ్డి, గుత్తికొండ నర్సమ్మ, యగ్గడి చిన లింగయ్య, నారాయణ వెంకటరెడ్డి, నారాయణ చెన్నారెడ్డి, నారాయణ సాంబారెడ్డి, యడవెల్లి సాంబారెడ్డి, యడవెల్లిచినవెంకటరెడ్డి, నారాయణ జానకిరాంరెడ్డి, నల్లగొండ కాశయ్య, చింతకుంట్ల బిక్షం మొదలగు గ్రామ పెద్దలు పాల్గొని తుపాకీ తూటాలను ఎదుర్కొని, జైలు నిర్బంధం అనుభవించి కఠినమైన శిక్షలకు గురైనా కూడా అలుపెరగకుండా పోరాటం చేశారు.

- గ్రామ చరిత్ర PDF BOOK LINK: https://archive.org/details/potlapahad

శివరామ దీక్షిత అచలాశ్రమం (పొట్లపహాడ్)

ఈ గ్రామంలో కొంతమంది ఆధ్యాత్మిక భావనతో సంకోజు రామచంద్రచార్యులు,షేక్ మస్తాన్ గురువులు,నూకల అప్పారెడ్డి ,నారాయణ యశోదమ్మ మరియు ఖమ్మం భక్తులు అందరు కలసి 1977 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. ఆశ్రమం భక్తులు ఆశ్రమంలో శివరామ దీక్షితులు స్వామి వారికి ప్రతి రోజు ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి పౌర్ణమి రోజున గురు పూజ చేస్తారు. భక్తులు తమ తల్లిదండ్రుల పేరున ప్రతి సంవత్సరం వారిని స్మరిస్తూ ఆరాధన మరియు అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు .ప్రతి శివరాత్రి రోజున ప్రత్యేక ఆరాధనా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

అచలాశ్రమం వీడియో లింక్ :https://archive.org/details/@sudarshan_reddy330/lists/20/shivaramadeeksita_achala_ashramam%23potlapahad

రామాలయం పునర్నిర్మాణం

Sri shivarama deekshita achalashramam potlapahad

ఈ గ్రామంలో రామాలయం పూర్వం నూకల అప్పారెడ్డి ఇంటి పక్కగల బేరం రాంరెడ్డి ఇంటి దగ్గర ఉండేది. తర్వాత కాలంలో దానిని ఎడవెల్లి లచ్చిరెడ్డి ఇంటి దగ్గరకు మార్చారు. కొత్త రామాలయాన్ని మన గ్రామ ప్రవాసులు, దాతలు, గ్రామ రైతుల సహకారంతో 2007 సంవత్సరంలో నారాయణ జానకిరాంరెడ్డి, నారాయణ భద్రారెడ్డి పాత ఇంటి అడుగు స్థలంలో నిర్మించారు. నూతన రామాలయ నిర్మాణానికి ఎడవెల్లి నిర్మల రవిందర్రెడ్డి, పోరెడ్డి హైమ చంద్రశేఖర్ రెడ్డి, వంగాల కవిత సురేందర్రెడ్డి, వంగాల జ్యోతి రవీందర్ రెడ్డి, మారుపాకల జ్యోతి రఘుమారెడ్డి, గ్రామంలోని ప్రతిరైతు ప్రతి కుటుంబం గడగడపకు విరాళాలు స్వీకరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రామాలయ నిర్మాణానికి రిటైర్డ్ టీచర్ నారాయణ సత్యనారాయణరెడ్డి గుత్తికొండ బిక్షంరెడ్డి ముందుండి తోడ్పాడునందించారు.

పొట్లపహాడ్

sri sitarama swami temple potlapahad

- శ్రీ సీతారామస్వామి ఆలయం VIDEO LINK:

https://archive.org/details/@sudarshan_reddy330/lists/20/shivaramadeeksita_achala_ashramam%23potlapahad

ముత్యాలమ్మ గుడి

పొట్లపహాడ్

గ్రామంలోని ప్రతిరైతు ప్రతి కుటుంబం నుండి విరాళాలు స్వీకరించి ముత్యాలమ్మ గుడి నిర్మాణం 2024 లో చేసి భక్తులు అమ్మవారిని నిత్య దర్శనాలు చేసుకుంటూ అమ్మవారి ఆశీర్వాదము లందుకుంటున్నారు. వీడియో లింక్ : https://archive.org/details/@sudarshan_reddy330/lists/20/shivaramadeeksita_achala_ashramam%23potlapahad

మూలాలు



Muthyalamma Devi Temple - Potlapahad

1. తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య GO Ms No 246 Revenue (DA-CMRF) Department, Dated: 11-10-2016
2. "సూర్యాపేట జిల్లా" (https://mines.telangana.gov.in/MinesAndGeology/Documents/GO's/New%20District%20Gos/Suryapet.pdf) (PDF). *తెలంగాణ గనుల శాఖ*. Archived (https://web.archive.org/web/20211227080545/https://mines.telangana.gov.in/MinesAndGeology/Documents/GO%27s/New%20District%20Gos/Suryapet.pdf) (PDF) from the original on 2021-12-27. Retrieved 2021-01-06.
3. "Office of the Registrar General & Census Commissioner, India - Village amenities of 2011" (http://www.censusindia.gov.in/2011census/dchb/DCHB_Village_Release_2800.xlsx).

వెలుపలి లంకెలు

1. potalpahad videos & pdf links: https://archive.org/details/@sudarshan_reddy330/lists/20/%23potlapahad

"https://te.wikipedia.org/w/index.php?title=పొట్లపహాడ్&oldid=4819749" నుండి వెలికితీశారు